క్లుప్తంగా

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

మడకశిరరూరల్ : మండల పరిధిలోని జీవీ పాళ్యం గ్రామ సచివాలయం పరిధిలోని బచ్చలయ్యపాళ్యం, నీలకంఠాపురం గ్రామాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత తెలిపారు.

గోరంట్ల: మండల పరిధిలోని రెడ్డిచెరువుపల్లిలో గురువారం ఉదయం 7 గంటల నుంచి ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు



జూదరులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

గోరంట్ల: మండల పరిధిలోని మల్లాపల్లి సమీపంలో బుధవారం వ్యవసాయ పొలాల్లో జూదమడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. వారి వద్ద నుంచి 5,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులను పెనుకొండ కోర్టులో హాజరుపరచినట్లు పేర్కొన్నారు.

సజావుగా వాహనాల వేలం

గోరంట్ల: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 30 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను బుధవారం గోరంట్ల పోలీసుస్టేషన్ ఆవరణంలో సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వేలం వేశారు. వేలం పాట ద్వారా రూ.7,22,750 ఆదాయం వచ్చినట్లు సీఐ పేర్కొన్నారు.

గ్రంథాలయం తనిఖీ



బకాయిలు చెల్లించాలని ఈఓఆర్డీకి వినతి ఇస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

చిలమత్తూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం లైబ్రరీ సెస్సు బకాయిలు చెల్లించాలని ఈఓఆర్డీ సుభాషిణమ్మకు వినతిపత్రం అందజేశారు.

జేడీఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

పావగడ: స్థానిక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుల నుంచే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని ఎమ్మెల్యే వెంకటరమణప్ప అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రెడ్ల సముదాయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు జేడీఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. తాలూకా రెడ్డి జనసంఘం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, నాగార్జునరెడ్డి, శంకరరెడ్డి, సుధాకరరెడ్డి, లాయర్ వెంకట్రామిరెడ్డి, సణ్ణరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్కూల్ డే



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: స్థానిక మోడల్ కాలనీలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ మున్సిపల్ పాఠశాలలో బుధవారం స్కూల్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ అంజలి, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్కూల్ హెచ్‌ఎం లీలావతి, సేవిక సమితి నాయకురాలు గౌతమిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులను కాపాడండి



డీఎస్పీని సన్మానిస్తున్న మానవ హక్కుల సంఘం నాయకులు

పెనుకొండ: పెనుకొండ ప్రాంతంలో మానవ హక్కులను కాపాడేందుకు పోలీసులు తమ వంతు కృషి చేయాలని మానవ హక్కుల సంఘం నాయకులు డీఎస్పీ హుస్సేన్‌పీరాను కోరారు. బుధవారం వారు డీఎస్పీని కార్యాలయంలో హుస్సేన్‌పీరాను కలసి మానవ హక్కుల ఉల్లంఘనపైనా ఇందుకోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. షమీవుల్లా, రవూఫ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నంజుండ, జాఫర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఓర్వలేకనే ఆరోపణలు

- మంచి చేస్తున్న జగనన్నను ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే శంకరనారాయణ



గోరంట్ల: వడిగేపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాధవ్, ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ



మడకశిర రూరల్: కొలిమిపాళ్యంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

గోరంట్ల: పేదల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. మండలంలోని వడిగేపల్లిలో బుధవారం మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం 600 పైగ ఆచారణసాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. అయితే 2019 ఎన్నికల్లో ప్రజా సంకల్పయాత్రలో జగనన్న ఇచ్చిన హామీలను దాదాపు 98 శాతం నెరవేర్చారని కొనియాడారు. కుల, మత, రాజకీయలకు అతీతంగా పేదలను గుర్తించి నవరాత్న పథకాలను అర్హులందరికీ అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం పక్కాగా అమలు చేస్తున్న ఏకైక సీఎం జగనేనని పేర్కొన్నారు. ప్రజాదరణ కోల్పోతున్న తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు పచ్చ పత్రికలు ఓర్వలేకనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తు ముందుకు సాగుతున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించారు.

రోడ్డును ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

వడిగేపల్లి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం రూ. 41.5 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీ గోరంట్ల మధవ్, ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్, గోరంట్ల మార్కెట్‌యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫక్రుద్దీన్ సాహెబ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, నాయకులు గొల్ల శంకర్, నరసింహరెడ్డి, రామాంజినరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిరరూరల్: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సక్రమంగా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే మళ్లీ దీవెనలు అందిస్తామని లబ్ధిదారులు, మహిళలు తెలిపారు. మండల పరిధిలోని జీవీపాళ్యం గ్రామ సచివాలయం పరిధిలోని ముద్దారెడ్డిపాళ్యం, కొలిమిపాళ్యం, సిద్దాపురం, చెన్నకేశపురం క్రాస్ గ్రామాల్లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూనే స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటి వద్ద తమ ఇంట్లో మూడు, నాలుగు సంక్షేమ పథకాలు లబ్ధిపొందామని లబ్ధిదారులు వివరించారు. నవరత్నాలు తమ కుటుంబాలకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయకుండానే పథకాలు తమకు ఇంటి వద్దకే అందుతున్నాయని కొనియాడారు. అనంతరం కొలిమిపాళ్యంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తిప్పేస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మళ్లీ జగనన్నను గెలిపించుకొని సీఎంగా చేసుకొంటేనే అభివృద్ధి ,పథకాలు అన్నీ సక్రమంగా అందుతాయని వివరించారు. ప్రజలు, రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా మండల కేంద్రాన్ని రాకుండా గ్రామ సచివాలయం, ఆర్బీకే కేంద్రాల్లో పరిష్కారించుకోవచ్చన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా కొలిమిపాళ్యం, సిద్దాపురం గ్రామాల్లో వాటర్ స్కీమ్ బోర్లకు విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేయించి 30 ఏళ్ల సమస్యకు పరిష్కరం చూపుతామని చెప్పడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వివిధ కమిటీల నాయకులు నరేష్‌రెడ్డి, చాంద్‌బాషా, ముద్దారెడ్డి, తిప్పేస్వామి, కృష్ణారెడ్డి, మారుతి, నాగభూషణరెడ్డి, ఉద్యోగులు,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు పద్మావతి, వీరిది మడకశిర మండలం కొలిమిపాళ్యం గ్రామం. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ.62,000, రైతు భరోసా కింద రూ.24,500, పంటల బీమా ద్వారా రూ.1,989, సున్నా వడ్డీ కింద రూ.5,253, వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.18,514, ఈబీసీ నేస్తం కింద రూ.15,000 చొప్పున మొత్తం సంక్షేమ పథకాల ద్వారా రూ.1,27,256 లబ్ధి పొందారు. అన్ని విధాలా తమకు అండగా ఉన్న సీఎం వైఎస్ జగనన్నకు రుణపడి ఉంటామని, మళ్లీ వైఎస్ జగన్‌కే తమ దీవెనలు అందిస్తామని పద్మావతి చెప్పారు.



21న వాహనాల వేలం

లేపాక్షి: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఈనెల 21న ఉదయం 10 గంటలకు వేలం వేస్తున్నట్లు ఎస్‌ఐ మునీర్ అహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

పీఎంశ్రీ కింద పులమతి ఉన్నత పాఠశాల ఎంపిక

లేపాక్షి: మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయస్థాయి పీఎంశ్రీ కింద ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు క్రిష్ణమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రవేశ పెట్టిన పీఎంశ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం కింద ఈ పాఠశాల ఎంపిక కావడం విశేషమన్నారు.

విద్యార్థికి అభినందన

హిందూపురం: ఐఎస్‌టీఎస్‌ఓ టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన 8వ తరగతికి చెందిన శ్రీచైతన్య విద్యార్థి అవిష్ ప్రతిభ చూపడంతో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ విద్యార్థికి ట్యాబ్‌తో పాటు మెడల్ సర్టిఫికెట్‌ను అందించి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్‌రెడ్డి, ఏఓ ప్రభాకర్‌రెడ్డి, డీన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

సోమందేపల్లి: మండల కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన హరి అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో హరి ఇంట్లోనే పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

'జగనన్నే మా భవిష్యత్'కు స్పందన



చిలమత్తూరు: గాద్రాలపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న మధుమతిరెడ్డి



రొళ్ల : హొట్టేబెట్టలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



పెనుకొండ రూరల్: సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రొళ్ల: మండల పరిధిలోని హొట్టేబెట్ట, కొడగార్లగుట్ట, కొడగార్లగుట్ట కాలనీ, రొళ్ల పట్టణం తదితర గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సచివాలయం కన్వీనర్ ఆంజినేయులు, నాయకులు నాగేంద్ర, ఆనంద్, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు.

మడకశిరరూరల్: మండలంలోని 18 గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం జరిగింది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిలమత్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యం అని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దేమకేతేపల్లి పంచాయతీలోని గాద్రాలపల్లిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడప గడపకూ తిరిగి ప్రజలతో మమేకమవుతూ సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో హిందూపురం రూరల్ మండల ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి, ఎంపీటీసీ కృష్ణవేణి, సూర్యనారాయణరెడ్డి, నాయకులు నాగరాజుస్వామి, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: మండలంలోని నాగళూరు, కొండంపల్లి, గుట్టూరు, రాంపురం, వెంకటగిరిపాళ్యం, శెట్టిపల్లి గ్రామాలలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వనర్ నాగలూరు బాబు, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, బయపురెడ్డి, సచివాయ కన్వీనర్లు ఆదినారాయణ, నాగిరెడ్డి, తులసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా? లేదా? ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

లేపాక్షి: మండలంలోని కోడిపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లిలో జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ లబ్ధిని వివరించి సీఎం వైఎస్ జగన్‌ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం స్టిక్కర్లు, రశీదులు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, శేఖర్‌రెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని ముల్లమోతుకపల్లి, ఊటుకూరు తదితర ప్రాంతాల్లో ఆయా సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, గృహసారథుల ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటూ అర్హులకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 82960 82960 నంబరుకు మిస్డ్ కాల్ చేయించారు. వైస్ ఎంపీపీ వేదవతి, సర్పంచ్ దిలీప్, ఎంపీటీసీ అమరావతి తదితరులు పాల్గొన్నారు.

'పురం' అభివృద్ధికి చొరవ చూపండి



జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డిలను బుధవారం ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగానే కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేశారు. హిందూపురం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వం ద్వారా విడుదల కావాల్సిన బిల్లులు మంజూరు చేయించాలని, ప్రత్యేక నిధుల ద్వారా చేపట్టాలిన అత్యవసరమైన పనుల గురించి విన్నవించారు. ముఖ్యంగా పట్టు రైతులు, రీలర్లకు పెండింగ్‌లో ఉన్న రాయితీ బిల్లులు మంజూరుపై కృషిచేయాలని కోరారు. పట్టణంలోని రైల్వేరోడ్డు విస్తరణ పనులు ప్రారంభించామని, ఇప్పటికే 90 శాతం విస్తరణ పూర్తయిందని, మిగిలిన పనులతో పాటు రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలన్నారు. పోచనపల్లి, చౌడేశ్వరీకాలనీలో వద్ద శాశ్విత పనుల కింద చేపట్టాల్సిన బ్రిడ్జిల నిర్మాణాల ప్రతిపాదనలు పూర్తయ్యాయని, వాటి మంజూరు కృషి చేయాలని కోరారు. అనంతరం ఎస్పీ మాధవరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. హిందూపురం ప్రాంతంలో శాంతి భద్రతలు, పోలీసుస్టేషన్లలో సిబ్బంది నియమకాలపై చర్చించారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి జామియా మసీదులో బుధవారం సాయంత్రం స్థానిక మైనార్టీ సెల్ నాయకుడు రఫీక్‌ఖాన్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పాల్గొన్నారు. ఉపవాస దీక్ష విరమణ తరువాత మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఇఫ్తారు విందులో స్వయంగా ఎమ్మెల్యే భోజనం వడ్డించారు.

రంజాన్ తోఫా పంపిణీ

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని 200 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు మైనార్టీ సెల్ నాయకుడు రఫీక్ ఖాన్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరనారాయణ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్రస్థాయిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ప్రథమ స్థానాన్ని పొందిన వారిని ఎమ్మెల్యే సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నేత మాలగుండ్ల రవీంద్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, జెడ్పీటీసీ శ్రీరామప్ప, మైనార్టీ నాయకులు షబ్బీర్, గఫూర్‌ఖాన్, కోఆప్షన్ మెంబర్ సలీం, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ ఆధ్వర్యంలో...

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో బుధవారం రాత్రి ఎస్‌ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక జామియా మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మత పెద్దలు అక్బర్, మహమ్మద్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనం పెంపు

రొద్దం: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల వేతనాన్ని ప్రభుత్వం పెంచినట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ చెప్పారు. బుధవారం మండల పరిధిలోని పెద్దగువ్వలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులకు అధికారులు పరిశీలించారు. పెంచిన వేతనాన్ని కూలీలకు వివరించి, పనులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం రూ. 257 నుంచి రూ. 272కు పెంచినట్లు ఎంపీడీఓ వివరించారు.

రొళ్ల: ఎండాకాలం కావడంతో అధిక ఉష్ణోగ్రత వల్ల వడ దెబ్బలు తగిలే అవకాశం ఎక్కువ శాతం ఉన్నందున కూలీలు ఉదయం సమయంలో మాత్రమే ఉపాధి పనులకు హాజరయ్యే విధంగా ఎఫ్ఏలు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రత్నగిరి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు.

23న బసవేశ్వర జయంతి

హిందూపురం టౌన్: బసవేశ్వర స్వామి 891వ జయంతి మహోత్సవాన్ని ఈ నెల 23న ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 5 గంటలకు బసవేశ్వరస్వామి నగరోత్సవం ఉంటుందన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

మడకశిరరూరల్: మండల పరిధిలోని గుండుమల గురుకుల పాఠశాల విద్యార్థులకు బుధవారం సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి అవగాహన కల్పించారు. 25న ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు 25న బహుమతులు అందజేస్తామని తెలిపారు.

సజావుగా ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

పెనుకొండ: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు సజావుగా జరిగాయి. పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, మడకశిర, హిందూపురం ప్రాంతాలకు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పెనుకొండ ప్రాజెక్టు నుంచి 12 మంది , మడకశిర నుంచి ఐదుగురు , హిందూపురం నుంచి 9 మందిని అంగన్‌వాడీ టీచర్, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు భర్తీకి ఇంటర్వ్యూలు చేశారు. సబ్‌కలెక్టర్ కార్తీక్ , ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

పరిగి: వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను గురువారం పరిగి పోలీస్ స్టేషన్‌లో వేలం వేస్తున్నట్లు ఎస్‌ఐ నరేంద్ర తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలన్నారు. ముందస్తుగా రూ.3 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పావగడ: వైఎన్ హొసకోట కు చెందిన ఏఆర్ శ్రీనివాసమూర్తి (73) బెంగళూరు లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.. అయితే చికిత్స ఫలించక పోవడంతో మృతి చెందారు.

అట్టహాసంగా జేడీఎస్ అభ్యర్థి నామినేషన్



రోడ్ షోకు భారీగా తరలివచ్చిన జనం



మాట్లాడుతున్న జేడీఎస్ అభ్యర్థి తిమ్మరాయప్ప

పావగడ: స్థానిక విధాన సభ క్షేత్రం జేడీఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎం తిమ్మరాయప్ప నామినేషన్ దాఖలు కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. తాలూకా నలుమూలల నుంచి వేలాది మంది జేడీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో పావగడ కిటకిటలాడింది. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి శని మహాత్మ సర్కిల్ గుండా టోల్‌గేట్‌లోని అంబేడ్కర్ విగ్రహం వరకు రోడ్డు రోడ్ షో నిర్వహించారు. జేడీఎస్ అభ్యర్థి తిమ్మరాయప్ప మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటులో జేడీఎస్ పార్టీ కీలక శక్తిగా మారుతుందని, కుమార స్వామి తప్పకుండా ముఖ్యమంత్రిగా అధికారం చేపడతాడని తెలిపారు. జేడీఎస్ నాయకులు చన్నమల్లయ్య, ఆర్సి అంజినప్ప, ఈరణ్ణ, బలరామరెడ్డి, ఎస్‌కే రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తిమ్మరాయప్ప తన నామినేషన్ పత్రాన్ని ఆర్వో అతిక్ పాషాకు అందించారు.

నాణ్యమైన ఎరువును తయారు చేయండి

అమరాపురం: మండలంలోని చెత్త సంపద తయారీ కేంద్రంలో నాణ్యమైన ఎరువును తయారు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్ ఆదేశించారు. బుధవారం అమరాపురం, కె.శివరం, బసవనపల్లి, హేమావతి గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం డీపీఓ హేమావతి సిద్ధేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఎంపీడీఓ మునిస్వామి, ఈఓఆర్డీ సుధాకర, కార్యదర్శులు నరేష్, ఈరన్న ఉన్నారు.

కాలువకు మరమ్మతు చేయించాలి

అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురం చెరువు నుంచి నిర్మించిన కాలువకు మరమ్మతు చేయాలని, లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సదరు వ్యక్తికి ఏఈ భార్గవ్ సూచించారు. స్థానిక చెరువు నుంచి రైతుల పొలాలకు నీరు వెళ్లడానికి కాలువ ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన వ్యక్తి తన పొలంలో ఉన్న కాలువను తొలగించాడు. దీంతో రైతులు సంబంధిత అధికారులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన ఇరిగేషన్ ఏఈ భార్గవ్ చెరువు నుంచి వెళ్లే కాలువను పరిశీలించారు.